యన్సార్ తురగా

# ఎదురీత



ఉస్మానియా జనరల్ హాస్పటల్ అవుట్ పేషెంట్ వార్డులో జనం కిక్కిరిసిన క్యూలో వున్నారు. డాక్టర్ మూర్తిగారు పేరు ప్రఖ్యాతులున్న చిన్నపిల్లల వ్యాధుల స్పెషలిస్టు. ఆయన కోసం జంటనగరాల్లో నుండే కాకుండా పల్లెలు, పట్నాలనుండి కూడా రోగులు రోజూ వస్తుంటారు. దేవుడి తర్వాత దేవుడంతటివాళ్ళు డాక్టర్లు అనే ఆర్యోక్తికి ఈయన అన్నివిధాలా తగిన వ్యక్తి.

సూర్యారావు కూడా తన ఐదేళ్ళ కొడుకును తీసుకొచ్చి డాక్టర్ మూర్తిగారిని కలుసుకోవడం కోసం "క్యూ"లో వున్నాడు. అతని మనసు వాయుగుండం ఏర్పడ్డ సముద్రంలాగుంది.

ఇంతలో హడావిడిగా ఉస్మానియా హాస్పటల్ సూపరెండెంటు మరికొందరు మూడు నాలుగేళ్ళ పాపను తీసుకొచ్చి డోర్ తోసుకుని డాక్టర్ మూర్తిగారి గదిలో కెళ్ళారు. వాళ్ళ తొందర చూసిన వాళ్ళెవరైనా ఏదో అర్జెంటు కేసని యిట్టే పసిగట్టగలరు. సూర్యారావు ఈవ్యవహారమంతా గమనించడంలేదు. తన లోకంలో తానున్నాడు. తన ఆలోచనలంతా తన దౌర్భాగ్యపు జీవితం గురించి; ఉప్పెనలా తరుముకొస్తున్న కష్టాల గురించి; జ్వరంతో సమమతమౌతున్న తన ఒక్కగానొక్క కొడుకును గురించి. డాక్టర్ మూర్తిగారి దగ్గర కెళ్లినవారంతా మళ్ళీ అదే హడావిడితో బయటకొచ్చారు. ఆవేదన, ఆందోళన, ఆతురత వాళ్ళ మొహాల్లో కొట్టవచ్చినట్లు కనిపిస్తూ వున్నాయి.

సూర్యారావు తలెత్తి చూశాడు. చిన్నపాపతో వెళ్తున్నవ్యక్తి పాండు అని ఇట్టే గుర్తుపట్టేశాడు. పాండు కూడా ఒక్కక్షణం ఆగి ఇక్కడ నువ్వెందుకున్నావు?" అన్నట్లు ఆత్మీయంగా ఆదుర్దాగా చూశాడు.

'ఛీ పో! నీ మొహం చూడకూడదు!" అని అసహ్యించుకున్నట్లు మొహాన్ని పక్కకు తిప్పేసుకున్నాడు సూర్యారావు,

నీ మొహం నువ్వెప్పుడింతేలే!" అన్నట్టు బరువుగా నిట్టూర్చి బాధగా బయటకు వడివడిగా నడిచాడు పాండు.

పాండురంగారావు అనే ఈ పాండు సూర్యారావు అనే సూర్యం ఒకే రోజు ఒకేదగ్గర ఉద్యోగంలో చేరారు.

"సూర్యం! ఉద్యోగమైతే వచ్చిందిగానీ జీతం రాళ్ళు చేతికొచ్చేదాకా నా కడుపు సంగతేమిటి? చేతిలో చిల్లిగవ్వ కూడాలేదు!" అన్నాడు పాండు దాపరికం లేకుండా దీనంగా మొదటి పరిచయంతోనే.

"అంటే?" అమాయకంగా ఆశ్చర్యంగా అడిగాడు సూర్యం

"నాకు అయినవాళ్ళు గానీ ఏదైనా ఆధారంగానీ లేదు. ఏదో అనాధశరణాలయంలో బతికినవాణ్ణి. ప్రభుత్వమిచ్చే స్కాలర్‌షిప్‌లతో చదువుకొని నీలాంటి స్నేహితుల అండదండలతో, పైకొచ్చాను." అన్నాడు పాండు కుండబద్దలు కొట్టినట్టు.

సూర్యంకు జాలేసింది. పాండు సీదాసాదాతనం నచ్చింది.

"పాండు నువ్వేమీ బాధపడొద్దు! నువ్వు నాతోపాటే ఉండొచ్చు!" అన్నాడు సూర్యం ధైర్యాన్నిస్తూ

సూర్యారావు పెద్ద వున్నవాడు కాకపోయినా తింటి బట్టలు యివ్వలేనంత పేదవాడు కాదు సూర్యం తండ్రి.

"నా జాతకమేమిటో ఈ దెబ్బతో అయిపోయాను అని అనుకునే సమయంలో నీలాంటి మిత్రుడెవడో ఒకడు వచ్చి చక్రం అడ్డేస్తాడు. మొదటినుండి నా బతుకింతే. అన్నాడు పాండు ఉప్పొంగిపోతూ ఉత్సాహంగా. అప్పటినుండి సూర్యం పాండుల స్నేహం "ఒక కంచంలో తిని ఒక మంచంలో పడుకునేవారు" అనే సామెతలాగా సాగింది. నెలలు గడిచేకొద్దీ పాండు పునాదులు గట్టిపడ్డాయి. తన కాళ్ల మీద తాను నిలబడడమేకాకుండా ఇతరులు నిలబడడానికి కావలసిన సపోర్టు యివ్వగల స్థాయికి ఎదిగాడు.

పైగా జల్సాలు చేస్తూ షోకిలలాగా పాండు తిరుగుతున్నాడని శారీరక సుఖాలకోసం విచ్చలవిడిగా ఖర్చులు చేస్తున్నాడని అప్పుడప్పుడు కంపెనీలకోసం బీర్లు, బ్రాందీలు చవి చూస్తున్నాడని సూర్యానికి వార్తలందాయి.

"ఒరే పాండు. నీ ఖర్చులు వ్యవహారం చూస్తే పిల్ల జమిందార్లని మరిపిస్తున్నావు. అయినా ఈ వెధవవేషాలు మనకెందుకురా?" అన్నాడు సూర్యం నిర్మొహమాటంగా నిష్కంకోచంగా.

"ఒరే సూర్యం! ఇంతవరకూ సుఖసౌఖ్యాలంటే ఏమిటో తెలియకుండా బతికాను. కనీసం ఇప్పుడైనా నన్ను కాస్త అనుభవించనియ్యరా!" అన్నాడు పాండు ముసిముసిగా నవ్వుతూ.

"అయినా నీకింత డబ్బెక్కడిదిరా?"

"దేవుడిచ్చాడు" నవ్వుతూ వ్యంగ్యంగా సమాధానమిచ్చాడు పాండు.

సార్! మీ టరన్ వచ్చింది, లోపలికెళ్ళండి!" అని అటెండర్ హెచ్చరించాకకాని సూర్యారావు పాండు ఆలోచనల్లోంచి తేరుకుని ఈ లోకంలోకి రాలేదు.

లేచి గబగబా కొడుకును భుజాన వేసుకుని డాక్టర్ మూర్తిగారి గదిలోకి అడుగుపెట్టాడు సూర్యారావు.

"నమస్కారమండీ!" రెండు చేతులు జోడించి హృదయపూర్వకంగా అన్నాడు సూర్యారావు.

"బాబుకేమైంది!" ప్రతి నమస్కారం చేసి స్టెతస్కోపు సవరించుకుంటూ అన్నారు డాక్టర్ మూర్తిగారు.

"మూడురోజులనుంచి జ్వరం తీవ్రంగా వుంది. మూసిన కన్నులు తెరవడంలేదు. స్పృహలో కూడా ఉండటంలేదు" అన్నాడు సూర్యారావు బాధా, భయం సమ్మిళితమైన రుద్ధకంఠంతో

మరి ఇన్నిరోజులేం చేస్తున్నారు?"

"డాక్టర్ రామచంద్రారావుగారి దగ్గర ట్రీట్‌మెంట్ తీసుకొంటున్నామండీ! ఎంతకూ జ్వరం తగ్గుముఖం పట్టకపోయేసరికి ఆయనే మీ దగ్గరకు తీసుకెళ్ళమని సలహా ఇచ్చారు" పాత కేసు పేపరు ముందుంచాడు సూర్యారావు. అతని మాటలు తడబడుతూ వున్నాయి. కాళ్ళు వణుకుతున్నాయి. దృష్టికి కన్నీరు అడ్డంగా నిలిచాయి. అతనికి ఏడుపొక్కటే తక్కువని డాక్టర్ మూర్తిగారు గ్రహించి మనసులో జాలిపడ్డారు.

"బాబుని ఆ గదిలోని బల్లమీద పడుకోబెట్టండి!"

బాబుని మెల్లగా పడుకోబెట్టి పక్క నుంచున్నాడు సూర్యారావు. పరీక్షలన్నీ శ్రద్ధగా చేసి ముగించి ఒక నిర్ణయానికొచ్చారు డాక్టర్ మూర్తిగారు.

డాక్టర్ ముఖకవళికల్ని గమనిస్తూ ఆందోళనగా ఆతురతగా అచేతనంగా నుంచున్నాడు సూర్యారావు.

**వెంటనే వెళ్ళి బాబుని హాస్పటల్లో చేర్పించాడు సూర్యారావు. ఈ కార్యక్రమాన్నంతా యాంత్రికంగా చేశాడు.కానీ వాస్తవానికి అతనిమనసుఅతనిఆధీనంలోలేదు. అదుపుతప్పినఅశ్వంలాగా పరిపరివిధాలా పరుగెత్తసాగింది.**

"మీా పేరేమిటి!" అడిగాడు డాక్టర్ ఏదో దీర్ఘంగా ఆలోచిస్తూ

"సూర్యారావండి!" అనేశాడు అప్రయత్నంగా

చూడండి సూర్యారావుగారు! మీారు చాలా మధన పడుతున్నట్టు మానసికంగా కృంగిపోతున్నట్టు మీా మొహం చెపుతూ వుంది. మనిషన్నాక జీవితంలో సుఖదుఃఖాలు తప్పవుకదా?" అన్నారు డాక్టర్ మూర్తిగారు ఉత్సాహపరచి ఊరడించాలనే ఉద్దేశంతో

'నేను జీవితంలో అనుభవించిందంతా దుఃఖమే! సుఖమంటే ఏమిటో నాకు యింతవరకూ తెలియదు డాక్టర్‌గారు!"

"అనుభవించవలసిన జీవితం ముందు చాలావుంది. అయినా మీారే యింత బాధపడితే ఇహ బాబు తల్లిని ఓదార్చేవారెవరు!"

"మేము అంత అదృష్టవంతులం కాం డాక్టర్‌గారు బాబు తల్లిలేని బిడ్డ!"

బాబు తల్లి క్షయవ్యాధితో మరణించింది. తగిన చికిత్స తిండి లేకనే ఆమె అసువులు బాసింది. పాండు సహాయం చేయడానికి ముందుకొచ్చినా మొరటుగా నిర్మొహమాటంగా నిరాకరించాడు. పాండు ఎంతో వగచాడు.

"ఒరే సూర్యం! నీ వెధవ ప్రిన్సిపుల్స్‌తో చెల్లాయి ప్రాణాలెందుకు తీస్తావురా? ఈ ఒక్కసారి నామాటవిని ఈ డబ్బుతో చెల్లాయిని ఎక్కడికైనా తీసుకునిపోయి మంచి ట్రీట్‌మెంట్ యిప్పించరా!" అని ఎంతో ప్రాధేయపడ్డాడు పాండు

ఈ దేశంలోని ఎవరికంటే నా భార్య ప్రాణాలు ఎక్కువరా!"


"పోనీ అప్పుగానైనా తీసుకోరా! తర్వాత ఇద్దువులే!" అని ఎంతగానో వేడుకున్నాడు. కానీ సూర్యారావు ససేమిరా ఒప్పుకోలేదు. సూర్యారావుకు భార్య గుర్తుకొచ్చింది. బాబు నా ప్రాణం జాగ్రత్తగా చూసుకోండి!" అని చివరగా చెప్పిన మాట గుర్తుకొచ్చాయి. నేత్రద్వయం నిండా నీరునిలచి నేలరాలింది.

డాక్టర్ మూర్తిగారి హృదయం ద్రవించుకొని పోయింది. సూర్యారావు కన్నీళ్ళలో కరిగిపోయింది. తను డాక్టరనే విషయం ఒక్కక్షణం మరిచిపోయాడు. వెంటనే నిలవరించుకొని తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడానికి ఉపక్రమించాడు. ఈలాంటి హృదయవిదారక సంఘటనలు డాక్టర్‌గా తనకేమీా కొత్తకాదు. ఈలాంటి విషయాలకు దూరంగా మనసుని ఉంచాలనుకుంటూనే దగ్గరవడం కూడా తనకు మామూలే.

"మీారు డబ్బున్నవాళ్ళేనా!" అడిగాడు డాక్టర్‌గారు

"డబ్బేకాదు ఈ ప్రపంచంలో నా అనేవాళ్ళు కూడా లేని వాళ్లం!"

"అంటే?"



"నాకు ఈ బాబు, బాబుకు నేనూ తప్పా మాకింకే దిక్కుదివాణంలేదు!" నిరుత్సాహంగా నిట్టూర్చాడు సూర్యారావు.

సూర్యారావు ప్రేమించి పేద పిల్లను కట్నకానుకల ప్రసక్తి లేకుండా రిజిస్టర్ మ్యారేజి చేసుకున్నాడు. అందుకే సూర్యారావు తల్లిదండ్రులు సంబంధబాంధవ్యాల్ని తెంచుకుని దూరమైయ్యారు.

"మరి మీ జీవనాధారం?" అడిగారు మూర్తిగారు సూటిగా

"రాష్ట్ర ప్రభుత్వ సంస్థలో గుమాస్తా ఉద్యోగం!"

"మరిప్పుడెట్టా?"

"అంటే?" అదిరిపోయి అడిగాడు సూర్యారావు.

"ఏంలేదు మీ బాబుకు వైరస్ వల్ల కలిగిన ఒక రకమైన చిన్న పిల్లల వ్యాధి! విపరీతంగా జ్వరం రావడం స్పృహ కోల్పోవడం ఈ వ్యాధి లక్షణం. సర్వసాధారణంగా పదేళ్ళలోపు పిల్లలకే ఈ వ్యాధి సోకుతుంది. మనదేశంలో ఈ వ్యాధిగ్రస్తులు బహు స్వల్పం! అలాంటిది ఈ రోజు రెండు కేసులు నాదగ్గరకు రావడం నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. పైగా నా ఇరవై ఏళ్ల వైద్యవృత్తిలో ఇలాంటి కేసులు రేర్! మీ కంటే ముందొచ్చారు చూడండి...!"

"ఎవరూ పాండా?"

"ఆ ఆయన మీకు తెలుసా?" ఆత్రుతగా అడిగారు డాక్టర్‌గారు.

"తెలుసు! ఒకప్పుడు ప్రాణస్నేహితులం, ఇప్పుడు పరమ శత్రువులం!" అంటూ మ్లానంగా మొహం పెట్టాడు సూర్యారావు.

"పాపం! వాళ్లమ్మాయికి కూడా ఇదే వ్యాధి!"

"ఆ!" అన్నాడు సూర్యారావు బాధగా.

"అయ్యో! పాపం పాపను చూడనైనా చూడలేదే! పాండు కూతురుకే బాగా లేదనుకోలేదే!" అంటూ మనసులోనే బాధగా గొణుక్కున్నాడు

"పాండు రంగారావుగారు మీకేమైనా సహాయం చేయగలరా?"

"సహాయంకాదు, నామొహం కూడా చూడరు!" అన్నాడు సూర్యారావు గిల్టీగా ఫీలవుతూ.

"ఇప్పుడేంటి చేయడం?" అన్నారు మూర్తిగారు విచారంగా.

"డాక్టర్ గారూ! అసలు విషయం చెప్పండి!"

"మన దేశంలో ఈ వ్యాధి చికిత్సకు సరైన మందులు లేవనే చెప్పాలి! ఈ వ్యాధి చికిత్సకు సరైన మందులు ఇంగ్లాండు, అమెరికా, ఫ్రాన్సు, రష్యా మొదలగు దేశాలు మాత్రమే సమకూర్చగలవు. అందుకే పాండు రంగారావు గారు వాళ్ల పాపను తీసుకొని లండన్ వెళ్తున్నారు."

"అయితే?"

"ట్రీట్‌మెంటుకు విదేశాలకైనా వెళ్లాలి — లేదా కనీసం మందులైనా తెప్పించుకొని వాడాలి!"

"అంటే?"

"అంత ఖరీదైన మందులు తెప్పించే స్థోమతగానీ, అంత పెద్ద మొత్తాలలో విదేశ మారక ద్రవ్యాన్ని సమకూర్చగల స్థితిలోగానీ మన దేశం ప్రస్తుతం లేదు."

"అంటే నా...బా...బు...!" సూర్యారావు తల్లడిల్లిపోయి పెద్దగా ఏడ్చి డాక్టర్‌గారూ మమ్మల్ని కాపాడాలి! నా బాబు లేకుండా బతకలేను!" అంటూ ప్రాధేయపడుతూ, కన్నీరు మున్నీరుగా కార్చాడు సూర్యారావు. డాక్టర్ మూర్తిగారి మనసు మెత్తబడింది.

ఇంతలో డాక్టర్ టేబుల్‌మీది ఫోను మోగింది. వెళ్ల అటెండ్ అయి వచ్చారు.

"సూర్యారావు గారు! మీరేమీ బాధపడకండి! మనకున్న మందులతో నా శాయశక్తుల కృషిచేసి బాబుకి నయం చేస్తాను! మీరు బాబును వెంటనే ఆస్పటల్లో అడ్మిట్ చేయండి!" కేసు షీట్ అడ్మిషన్ స్లిప్పురాసి సూర్యారావు చేతికిచ్చి "నెక్స్ట్!" అన్నాడు డాక్టర్ మూర్తిగారు. వేరొక రోగి లోపలకొచ్చాడు.

బాబుని భుజాన వేసుకొని— డాక్టర్ గారికి కళ్లతో కృతజ్ఞతాభివందనాలు తెల్పి గదిలో నుండి బయట పడ్డాడు. వెంటనే వెళ్లి బాబుని ఆస్పటల్‌లో చేర్పించాడు సూర్యారావు. ఈ కార్యక్రమాన్నంతా యాంత్రికంగా చేశాడు. కాని, వాస్తవానికి అతని మనసు అతని ఆధీనంలో లేదు. అదుపు తప్పిన అశ్వంలాగా పరిపరివిధాల పరుగెత్తసాగింది.

"ప్రజల ప్రాణాలను కాపాడే లైఫ్ సేవింగ్ డ్రగ్స్ అయినా సమీకరించి, ఆస్పత్రులకు సరఫరా చేయడం ప్రజాప్రభుత్వాల కనీస బాధ్యత కాదా? సామాన్యులు వైద్యంకోసం విదేశాలకు వెళ్లడమో, మందులు తెప్పించుకోవడమో సాధ్యపడే విషయమా? నీతి నియమాల్ని లక్ష్యపెట్టకుండా— డబ్బు సంపాధించడమే లక్ష్యంగా పెట్టుకొన్న పాండు లాంటి వాళ్లకేనా ఈ



## తుఫాను

అల్లుడిగారికి ఉత్తరం రాసారు మామగారు.

"మీ ప్రాంతంలో తుఫాను వస్తోందని రేడియోలో చెప్పారు. అయితే మరి అమ్మాయిని పంపించమంటారా వద్దా?" అని రాసారు.

దానికి అల్లుడుగారు 'అవును ఇక్కడ తుఫాను బానే ఉంది. హాయిగా ఏ గొడవాలేదు. అమ్మాయిని పంపించకండి' అని రాసాడు.

—సిరిసిల్లా రశీద్ శిక్షక్ (జంగంపల్లి)

సదుపాయాలు సౌఖ్యాలు?" పెద్దగా పిచ్చిగా తన ధోరణిలో గొణుకున్నాడు— జుట్టు పీక్కున్నాడు సూర్యారావు.

సూర్యారావు మనసులో మళ్లీ పాండు మెదిలాడు— నిలిచాడు. పాండు లంచాలు రెండు చేతులతో పుచ్చుకుంటున్నాడనే వార్త, ఆ నోట ఈ నోట పడి, సూర్యారావు చెవిన పడింది. జరగరానిదేదో జరిగిపోయిందని విలవిలలాడిపోయాడు.

"ఏరా పాండు! నువ్వు లంచాలు పుచ్చుకుంటున్నావా?" అడిగాడు సూర్యారావు ఉగ్రరూపం దాల్చి ఉద్రేకంగా.

"అందులో తప్పేముందిరా? ఇచ్చేవాళ్లకు ఎంత బెనిఫిట్ లేందే యిస్తున్నారు. అట్లాగని నేను రూల్సుకువ్యతిరేకంగా వాళ్లకు ఏ ఫేవర్ చేయడంలేదు. వాళ్లకై వాళ్లు సంతోషంగా యిస్తుంటే పుచ్చుకుంటున్నాను!" అన్నాడు పాండు. విషయాన్ని తేల్చివేస్తూ, నిర్భయంగా నిస్సంకోచంగా.

సూర్యారావుకు షాక్ తగిలినట్టయింది. ఇటువంటి సమాధానం తన పాండు దగ్గరనుండి ఎదురుచూడలేదు. "ఎంతకు తెగించావురా!" అని మనసులో గింజుకున్నాడు గొణుకున్నాడు.

ఇద్దరూ కలిసి ఒకే రూంలో ఉంటున్నా మునుపటిలాగా ఫ్రీగా పాండుతో కలిసిమెలిసి తిరగలేకపోతున్నాడు సూర్యారావు. పాండు. పెద్దవాళ్లతో స్నేహాలు పరిచయాలు పెంచుకుంటున్నాడు. శ్రీమంతుల అమ్మాయితో పెళ్లి ప్రయత్నాలు చేయడమేకాదు, పెద్ద కట్నకానుకలతో పెళ్లి నిశ్చయంకూడా అయింది. కట్నాల విషయం తెలిసి సూర్యారావుకు ఒళ్ళు మండి—

"ఏరా పాండు కట్నాలకు అమ్ముడుపోతున్నావట?" అడిగాడు.

"ఇందులో అమ్ముడుపోవటం ఏముంది? వాళ్లకు డబ్బు బాగాఉంది. అమ్మాయికి రావలసిన ఆస్తిలో వాటా కట్న రూపంలో ఇస్తున్నారు" అన్నాడు పాండు నిర్లక్ష్యంగా నిర్లిప్తంగా.

"సిగ్గులేదా అట్లా చెప్పకోవడానికి?" అరిచాడు సూర్యారావు కోపంగా.

"చూడు సూర్యం! నువ్వంటే నాకెంతో గౌరవ



మర్యాదలున్నాయి. అట్లాగని నా అభిప్రాయాలు నీమీద రుద్దాలని నేనెప్పుడూ ప్రయత్నించలేదు— ప్రయత్నించను కూడా. నా జీవితం మీద భవిష్యత్తు మీద కొన్ని ఆశలున్నాయి. అలా ఉండటంలో తప్పుకూడా లేదనేది నా అభిప్రాయం!''

''నీ గతాన్ని మరచిపోయావు—నువ్వు కృతఘ్నుడివి! నిన్నెవరైతే ఆదుకొని ఇంతవాడ్ని చేశారో— ఆ ప్రభుత్వాన్ని ప్రజల్ని వంచిస్తున్నావు!'' అన్నాడు సూర్యారావు అసహ్యంగా ఆగ్రహంగా.

''నేను జీవితంలో, ఆటు పోటు అంటే ఏమిటో తెలుసుకున్నాను. ఈ ప్రపంచాన్ని ప్రజల్ని క్షుణ్ణంగా అర్థం చేసుకున్నాను— డబ్బుకు లోకం దాసోహం. పైగా మానవుడు సంఘజీవి— సంఘంతోపాటు మనం నడవాల్సిందే. ఏటికి ఎదురీదటం ఎంత కష్టమో ఈ సంఘాన్ని ఎదిరించడం అంతే కష్టం. అన్నాడు పాండు

''ఛీ, నీలాంటి పచ్చి అవకాశవాదుల్ని పరమ వంచకులను నమ్మి స్నేహం చేయడం నాదే తప్పు.

''పాండు ఈ పరిణామాలను సంఘటనలు పెద్ద సీరియస్ గా తీసుకోలేదు. పాండు పెళ్లి కాగానే ఉద్యోగం మానుకొని— కాంట్రాక్టులు, రకరకాల వ్యాపారాలు చేసి లక్షలకు లక్షలు గడించాడు. పాండు పట్టుదలకు పెట్టింది పేరు. మనుషుల్ని ఏ సమయం ఎలా వాడుకోవాలో బాగా తెలుసు. ఒక పథకం ప్రకారం, సాంస్కృతిక, సంఘసేవ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటూ— రాజకీయాలలో తన కంటూ ఒక స్థానాన్ని పదిలపరుచుకున్నాడు. ఈనాడు తనకున్న వ్యక్తిగత పలుకుబడీ, రాబడీ అంతా ఇంతా కాదు. తనకు కానిపని అంటూ లేదు ఈ దేశంలో. సూర్యారావు ఆలోచనలతో కొడుకు మీదున్న అనురాగంతో ఉక్కిరి బిక్కిరయిపోతున్నాడు అతని భుజంమీద చేయిపడింది— ఆలోచనకు అంతరాయం కలిగి తలపైకెత్తి చూశాడు. ఆ చేయి డాక్టర్ మూర్తిగారి అమృత హస్తం. సూర్యారావు దుఃఖాన్ని అణచుకోలేకపోయాడు.

''డాక్టర్ గారూ!'' అంటూ పిల్లవాడికి మల్లే వలవల ఏడ్చాడు. డాక్టర్ మూర్తిగారి మానవత్వం కరిగి కన్నీరు రూపంలో చెక్కిళ్లమీదకు జారింది.

బాబును శ్రద్ధగా పరీక్ష చేసి మందులు రాశారు డాక్టర్ గారు. కానీ సూర్యారావు మొహం చూడలేకపోయారు. చూసి మాట్లాడుకోవడం అంటూ జరిగితే దుఃఖం అదుపుతప్పుతుందని ఉభయులు ఊహించారు. అందుకే, ధైర్యంగా ఉండమన్నట్లు సూర్యారావును ఓదార్పుగా వీపు తట్టి ఆ వార్డు నుండి నిష్క్రమించారు డాక్టర్ మూర్తిగారు.

బాబు ఇంకా స్పృహలో లేదు— జ్వరం అలాగే ఉంది. బాబుని ఆస్పటల్ లో అడ్మిట్ చేసి అప్పుడే వారమైనా పరిస్థితులలో ఏమాత్రం మార్పులేదు.


అప్పుడే సిస్టర్ వచ్చి గదిలో లైటేసింది. టైం సాయంత్రం ఆరుగంటలైంది. చలికాలం కావడంచేత అప్పుడే చీకట్లు చిందులేస్తున్నాయి. రాత్రంతా సూర్యారావు బాబు పక్కన అలా కూచోని రెప్పవాల్చకుండా బాబు పరిస్థితిని గమనిస్తూనే ఉన్నాడు. రాత్రేమైనా బాబుకు స్పృహ వస్తుందేమోనని అతని ఆశ— ఆశ నిరాశే అయింది.

ఉదయం ఐదు గంటల సమయంలో సూర్యారావు కనురెప్పలు బరువుతో వాలాయి. మనసు బాబుమీద లగ్నమయింది. హృదయం బాధగా మూల్గుతూవుంది.

''సూర్యారావుగారూ!''. అంటూ భుజంమీద సున్నిత హస్తం పడింది. ఉలిక్కిపడి సూర్యారావు తలెత్తి చూశాడు. డాక్టర్ మూర్తిగారు ఉదయ భానుడిలా ప్రత్యక్షమై ఉన్నారు— చిరునవ్వు ఆయన పెదాలమీద మెరిసింది.

''సూర్యారావుగారు! మనబాబుకు కావల్సిన మందులు సకాలంలో మనచేతికందాయి. బాబు గండం గడిచింది. ఇక మీరు నిశ్చింతగా నిర్భయంగా ఉండండి!'' అన్నారు డాక్టర్ గారు ఉత్సాహంగా ఉప్పొంగిపోతూ!

''సిస్టర్! సిరెంజి సిద్ధం చెయ్యి ఇంజక్షన్ ఇద్దాం'' అన్నారు పురమాయిస్తూ. సూర్యారావు సంతోషం సంబరం అంతా ఇంతా కాదు. మొహంలో జీవకళ ఉట్టిపడింది. జింకపిల్లలా ఎగిరి గంతేసి—''డాక్టర్ గారు! మీరు మా పాలిటి దేవుళ్లు!'' అంటూ రెండు చేతులు పుచ్చుకొని కృతజ్ఞతగా అన్నాడు సూర్యారావు. ఈ మందులు లండన్ నుండి పాండు పంపించాడని కానీ, ఎప్పటికప్పుడు బాబు యోగక్షేమాలు ఫోన్లో కనుక్కుంటున్నాడని కానీ, సూర్యారావుకు చెప్పనద్దని డాక్టర్ గారికి గట్టిగా హెచ్చరించాడు పాండురంగారావు. అందుకే డాక్టర్ గారు నోరు విప్పలేదు. పాండు ప్రస్తావనే తీసుకొనిరాలేదు. *

daCunha/AS/35/85 TL (R